తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం   సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
గురువారం
29 ఆగష్టు 2024
పేజీలు : 08
Follow :



# కంప్యూటర్ ప్రావీణ్య పరీక్షను పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
కంప్యూటర్ ప్రావీణ్య పరీక్ష పారదర్శకంగా జరపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని యన్ఐసి సెంటర్ నందు జిల్లా లోని వివిధ శాఖలకు చెందిన జూనియర్ అసిస్టెంట్ లకు నిర్వహించిన కంప్యూటర్ ప్రావీణ్య పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు.ఈ పరీక్షకు 54 మందికి గాను 38 మంది హాజరయ్యారని తెలిపారుఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, ఈడిఎం గఫార్,అర్షద్, లావణ్య, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.




# భారత మేధో సంపత్తికి ఇంజనీరింగ్ విద్యార్థులు చక్కని ఉదాహరణ

## రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి

నల్గొండటౌన్, ఆగష్టు 28(జనంసాక్షి)
మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల లో నూతనంగా ప్రవేశం పొందిన మొదటి సంవత్సరం విద్యార్థులకు శ్రీమతి సిహెచ్ సుధారాణి అధ్యక్షతన ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు ల్యాబ్, హాస్టల్ సదుపాయాలు, పరీక్ష విధి విధానాలు, వంటి అంశాలపై అధ్యాపకులు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధాసక్తులతో అందుబాటులో ఉన్న సదుపాయాలను వినియోగించుకుంటూ ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. నేడు విశ్వవ్యాప్తంగా ఇంజనీరింగ్ సేవలో భారతీయులు ఉండడం మన మీద సంపత్తికి తార్కాణం అన్నారు. విశ్వవిద్యాలయ అధ్యాపకులు సదా విద్యార్థుల సేవలో ఉంటూ వారి సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతారని తెలిపారు. మంచి చెడుల విచక్షణతో సన్మార్గంలో పయనిస్తూ తల్లిదండ్రులకు దేశానికి కీర్తిని అందించాలని సూచించారు. విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం వివిధ శాఖ అధిపతులు మరియు అధికారులు వారి యొక్క కార్యక్రమాలను విద్యార్థులకు వివరించారు.ఎన్ఎస్ఎస్ సేవలపై డా మద్దిలేటి, ఉపాధి అవకాశాలు మరియు ప్లేస్మెంట్స్ పై డా ప్రశాంతి, విద్యార్థి కేంద్ర బోధనపై డీన్ ఆచార్య రేఖ, స్పోర్ట్స్ పై డా హరీష్ కుమార్ విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు లైబ్రరీ మరియు కళాశాల క్షేత్ర పర్యటనలో అందుబాటులో ఉన్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్ సుధారాణి, డీన్ ఆచార్య రేఖ, డా వై ప్రశాంతి, డా మద్దిలేటి, డా విజయ్ కుమార్, డా రామచంద్రుడు, అశ్విని తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యతగా అందించండి

## - అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్..

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలుకలిగిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం కూసుమంచి ఉన్నత పాఠశాలను అదనపు కలెక్టర్ మధు సూదన్ నాయక్, డీఈవో సోమశేఖర శర్మ, డీఆర్డీఏ పీడీ సన్యాసయ్య వేర్వేరుగా సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వంటగదిని పరిశీలించారు. పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలన్నారు. నాణ్యమైన



సరుకులు, తాజా కూరగాయలను భోజనం తయారీకి వినియోగించాలన్నారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పాఠ్యాంశాలు అర్థం కాకపోతే తిరిగి అడగాలని సూచించారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. డీఈవో మాట్లాడుతూ.. పాఠశాలకు అవసరమైన ఉపాధ్యాయులను రెండు రోజుల్లో డిప్యూటేషన్ పై పంపనున్నట్లు తెలిపారు. డీఆర్డీఏ పీడీ ఏపీపీసీ పనుల పురోగతి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఎం శ్రీనివాస్,కూసుమంచి ఉన్నత పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు రేల విక్రమ్ రెడ్డి , ఎంపీఎం సత్యవర్ధన్ రాజు, సీసీలు నవీన్ బాబు, కృష్ణయ్య , శ్రీను, రాంబయమ్మ, వీవో అధ్యక్షురాలు సీత, భారతమ్మ , గ్రామదీపికలు రమాదేవి, రమణ, శిరీష, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు..

భూదాన్ పోచంపల్లి, ఆగష్టు 28 (జనం సాక్షి):
వీధి కుక్కల దాడిలో గాయపడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. అభం శుభం తెలియని రెండున్నర సంవత్సరాల బాబు మీద విధి కుక్క దాడి చెయ్యడం భయందోళన కలిగిస్తుంది. భూదాన్ పోచంపల్లి పట్టణ పరిధిలోని 7వ వార్డులో అట్టిపాముల మహేందర్ కుమారుడు సుశాంత్ (రెండున్నర సంవత్సరాలు) బుధవారం రోజున ఇంటి ముందు ఆడుకుంటుండగా ఒక్కసారిగా విధి కుక్కలు దాడి చేయడంతో తీవ్ర



గాయాలయ్యాయి. అప్రమత్తమైన తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విధి కుక్కల గురించి గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తుసుకెళ్లిన, విధి కుక్కల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని బాలుడి తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విధి కుక్కల వలన చాలా మంది గాయాల పాలవుతున్నారని, కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించాలని వారు కోరుతున్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి

కల్లూరు ఆగస్టు 28(జనం సాక్షి)
కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో బుధవారం జరిగిన వివాహ వేడుకలలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమై దయానంద్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నేరజాదేవి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.మండల పరిధిలోని భక్తుల పల్లి గ్రామానికి చెందిన పొదిలి రోశయ్య తిరుపతమ్మ దంపతుల కుమారుడు సాయి కుమార్ వధువు శ్రావణి,ల వివాహ వేడుకలలో ,యర్రబోయినపల్లి గ్రామం లో కొమ్మినేని నాగేశ్వరావు, సరస్వతి దంపతుల కుమారుడు వరుడు చి " శివ సునీల్ , వధువు చి " సిందూర వివాహ వేడుకలో , కల్లూరు పట్టణం లో గంగ్ర వెంకట్రావు, సావిత్రి దంపతుల కుమారుడు వరుడు చి " ప్రదీప్ కుమార్, వధువు చి " రోజా వివాహ వేడుకల లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలతో కలిసి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు ఆయా గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయం ను కలిసిన సి హెచ్ సి సూపర్డెంట్. .



బూర్గంపహాడ్ ఆగష్టు 28 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రం ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ ముక్కంటేశ్వరరావు బుధవారం మణుగూరు లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి కొన్ని మౌలిక వసతులు కల్పించాలని ఆయన కోరారు. వారం రోజుల క్రితం సూపర్డెంట్ గా బాధ్యతలు చేపట్టిన ఆయన తొలిసారి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను కలిశారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ప్రజలకందే విధంగా చర్యలు తీసుకుంటానని డాక్టర్లు నిరంతరం అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తానని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం నుండి అందించే వైద్య సేవలు తప్పకుండా అందిస్తామని, సీజనల్ వ్యాధుల సమయంలో అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించి వైద్యం అందించడానికి ఆసుపత్రి సిబ్బంది సిద్ధంగా ఉంటామని, అవసరమైన మేరకు వైద్యం అందించి ప్రజలకు అండగా నిలబడతామన్నారు. ఆయన వెంట హాస్పటల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జారె భూమి పూజ

- ఎస్సీ కాలనీ స్మశాన వాటికకు దారి సమస్యపై హామీ
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కురుస్తున్నాయంటూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన లబ్ధిదారులు

చంద్రుగొండ, ఆగస్ట్ 28(జనంసాక్షి ):
ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూస్తున్నా డ్రైనేజీ నిర్మాణ పనులకు బుధవారం అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. చంద్రుగొండ ప్రధాన సెంటర్ నుండి జూలూరుపాడు రోడ్డుకు సుమారు కిలోమీటర్ మేర 3.12 కోట్లతో డ్రైనేజీ నిర్మాణం జరగనుంది. దీంతో చంద్రుగొండ వాసుల ఏండ్లనాటి డ్రైనేజీ సమస్యకు చెక్ పడనుంది.

**స్మశాన వాటిక దారి ఏర్పాటుకు కృషి చేస్తా..!**

మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ వాసుల స్మశాన వాటికకు వెళ్లే దారి మార్గం లేకపోవడంతో కాలనీవాసులు తరచూ ఎదుర్కొంటున్న సమస్యను నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే మండల పర్యటనలో భాగంగా పరిశీలించారు. దారి ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు.



**కాన్వాయ్ ను అడ్డుకున్న డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు**

మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మరమ్మత్తులు చేయాలని లబ్ధిదారులు ప్రధాన కూడలిలో ఎమ్మెల్యే కాన్వాయిని ఆపారు. తమ నివాసాలు కురుస్తున్నాయంటూ ఎమ్మెల్యే జారే ముందు గోడు వెళ్ళబోసుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## పిఓడబ్ల్యూ రాష్ట్ర మహాసభలు పోస్టర్ ఆవిష్కరణ



ఖమ్మం రూరల్, ఆగష్టు 28: (జనం సాక్షి)
మండలంలోని కాచిరాజు గూడెం గ్రామంలో పిఓడబ్ల్యూ రాష్ట్ర ఏడవ మహాసభల పోస్టర్ను పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పరకాల లక్ష్మీ బుధవారం ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూఆగస్టు-31సెప్టెంబర్ 1,2 తేదీలలో హైదరాబాద్ లో జరుగు ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) తెలంగాణ రాష్ట్ర7వ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. పురుషాధిపత్యానికి వ్యతిరేకంగా, సామాజిక,ఆర్థిక, రాజకీయ,సాంస్కృతిక రంగాల్లో స్త్రీ,పురుష సమానత్వం కోసం,శ్రామిక వర్గ మహిళల విముక్తి కోసం పిఓడబ్ల్యు పనిచేస్తుందని పేర్కొన్నారు.మహిళలు అర్ధరాత్రి సురక్షితంగా ఇంటికి చేరినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్లని మహాత్మా గాంధీ చెప్పిన మాటలు దశాబ్దాలు గడిచిన దేశంలో, రాష్ట్రంలో మహిళలు, బాలికలపై లైంగిక హింస,అత్యాచారాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.మతోన్మాద బీజేపీ ప్రభుత్వం మణిపూర్లో రెండు తెగల మధ్య గొడవలు సృష్టించి సభ్య సమాజం తలదించుకునే విధంగా మహిళలను నగ్న ప్రదర్శనలు చేశాయని విమర్శించారు. పశ్చిమబెంగాల్ కోల్కత్తాలో మహిళా ట్రైని డాక్టర్ మౌమితను అత్యంత కిరాతకంగా చిత్రహింసలకు గురిచేసి అత్యాచారం చేసి హత్య చేసిన నేరస్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.అనేక సమస్యలతో బాధపడుతున్న మహిళలు స్త్రీ,పురుష సమానత్వం కోసం పోరాడుతూనే నవ సమాజ స్థాపన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా నాయకులు కేత బోయిన రాధ, మహంకాళి అలివేలు,రాయల కళ్యాణి,మహంకాళి మాధవి, కొమ్ము శాంతమ్మ,మహంకాళి శ్రీలత,మహంకాళి భద్రమ్మ,మహంకాళి అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ శీలం కృష్ణారెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి



కల్లూరు ఆగస్టు 28(జనం సాక్షి)
కల్లూరు మండలం బత్తులపల్లి గ్రామం మాజీ సర్పంచ్ శీలం కృష్ణారెడ్డి తండ్రి వెంకటరామిరెడ్డి ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ద్వారా సమాచారం తెలుసుకున్న సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమైద యానంద్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి తో కలిసి బుధవారం బత్తులపల్లి గ్రామం చేరుకొని కీర్తిశేషులు శ్రీలం వెంకటరామిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులు మృతుని భార్య సుశీల, కుమారులు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీలం కృష్ణారెడ్డి, రఘునందన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్, ఆళ్లకుంట నరసింహారావు, జంగా పిచ్చి రెడ్డి, కొర్ర నరసింహ, శీలం బ్రహ్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ ఆలోచన అభినందనీయం

- సేవ్ భద్రాద్రి చిరస్థాయిగా నిలిచిపోతుంది
- శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటరావు

భద్రాచలం, ఆగస్టు 28 (జనం సాక్షి):
సేవ్ భద్రాద్రి వారు నిర్మిస్తున్న మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ ఆలోచన అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు అన్నారు. బుధవారం భవన నిర్మాణం కొరకు సేవ్ భద్రాద్రి సభ్యులు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో సేవ్ భద్రాద్రి కమిటీ అధ్యక్షులు పాకాల దుర్గా ప్రసాద్, ఎమ్మెల్యే వెంకటరావు దంపతులతో పాటు పట్టణ ప్రముఖులు పలువురు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వెంకటరావు మాట్లాడుతూ... పట్టణంలో వరదలు వస్తే ముంపు కాలనీల ప్రజల పరిస్థితి దారుణంగా ఉంటుందని, ముంపు బాధితులకు, వరదల సమయంలో ప్రజలను రక్షించే ఎన్డి.ఆర్ఎ.ఫ్ బృందానికి, రామయ్యను దర్శించుకునేందుకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం రూ. కోటితో సేవ్ భద్రాద్రి సేవా సంఘం ప్రజల వద్ద నుండి వసూలు చేసిన విరాళాలతో భవన నిర్మాణానికి పూనుకోవటం అభినందనీయమని అన్నారు. మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ కు సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవ్ భద్రాద్రి కమిటీ కార్యదర్శి చారుగుల్ల శ్రీనివాస్, కోశాధికారి అజీమ్, సభ్యులు పరిమి సోమశేఖర్, గాదె మాధవ రెడ్డి, దేవాదాయ శాఖ ఎడిషనల్ కమిషనర్ వీరస్వామి, పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఉన్నారు.





## సెప్టెంబర్ 5న ఖమ్మంలో జరిగే ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయండి

### ఐ ఎఫ్ టి యు పిలుపు

టేకులపల్లి, ఆగస్టు 28 (జనం సాక్షి):
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐ. ఎఫ్ .టి. యు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5 న ఖమ్మంలో ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి వరంగల్,ఉమ్మడి ఖమ్మం జిల్లాల ప్రాంతీయ సదస్సు ను జయప్రదం చేయాలని ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మూడు బిచ్చు, ప్రగతిశీల తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి సిరికొండ నాగేశ్వరరావు లు పిలుపునిచ్చారు. బుధవారం టేకులపల్లి మండల కేంద్రంలో జరిగిన గ్రామపంచాయతీ మండల ముఖ్యుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను, మూడు నేర చట్టాల సవరణలను రద్దు చేయాలని, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ స్కీం కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐ.ఎఫ్.టీ.యు జాతీయ కమిటీ ఇచ్చిన ప్రచార ఆందోళన పిలుపులో భాగంగా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని అన్నారు.ఆటో మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని, ఆటో డ్రైవర్ కు నెలకు 12000 జీవనకృతి చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు దుబాకుల ప్రసాద్, నాను,ఉదయ్, నరసయ్య, సైదులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ చౌక్ లో కార్గో లాజిస్టిక్స్ సేవలు ప్రారంభం



ఖమ్మం, (జనం సాక్షి): ఖమ్మం పట్టణంలోని గాంధీ చౌక్ నందు టీ.జీ.ఎస్.ఆర్.టి.సి కార్గో లాజిస్టిక్స్ సేవలను బుధవారం వర్తక సంఘం అధ్యక్షులు చిన్ని కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక,మహారాష్ట్ర ప్రాంతాలకు తక్కువ సమయంలో పార్సెల్ చేరవేయుటకు గాంధీ చౌక్ కార్గో కేంద్రం నుండి పార్సల్స్ బుక్ చేసుకొని పంపించుకోవచ్చని తెలిపారు. ఖమ్మం గాంధీ చౌక్ ప్రాంతంలోని వ్యాపారస్తులు పార్సల్స్ ఇక్కడి నుండే బుక్ చేసుకుని పంపించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం డిపో మేనేజర్ పి. దినేష్ కుమార్, గాంధీ చౌక్ లాజిస్టిక్ ఏజెంట్ పి. ప్రతాప్ లాజిస్టిక్స్ ఎగ్జిక్యూటివ్స్ బి.వీరభద్రం, కే.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారికి బెదిరింపులు - కేసు నమోదు

చంద్రుగొండ, ఆగస్ట్ 28(జనంసాక్షి ):
చంద్రుగొండ మండల ప్రత్యేక అధికారి సంజీరావుకు ఇద్దరు వ్యక్తులు బెదిరింపులకు దిగడంతో వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై స్వప్న తెలిపారు. ఎస్ఐ తెలిపిన కథనం ప్రకారం.. ఖమ్మం కు చెందిన అభిషేక్ అప్పారావు లు విలేకరులమని చెప్పి స్పెషల్ ఆఫీసర్ సంజీవ్ కు ఫోన్ చేశారు. తమ వాహనంలో పెట్రోల్ కొట్టించేందుకు కొంత మొత్తాన్ని ఇవ్వాల్సిందిగా అడిగారు. అధికారి ఇచ్చేందుకు నిరాకరించడంతో పదేపదే ఫోన్లు చేసి బెదిరింపులకు దిగారు. సంజీవరావు ఫిర్యాదు మేరకు ఇరువురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై స్వప్న తెలిపారు. విలేకరుల ముసుగులో దందాలు చేసే నకిలీ విలేఖరుల పై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇకపై అలాంటి వారి ఆటలు సాగబోవని ఎస్సై అన్నారు. అలాంటి వ్యక్తుల సమాచారం ఇవ్వాలన్నారు.



## రేషన్ కార్డు లేని ప్రతి రైతు కుటుంబాన్ని గుర్తిస్తాం - జెడిఎ సరిత..

రేషన్ కార్డు లేని ప్రతి రైతు కుటుంబ సభ్యులను త్వరితగతిన గుర్తిస్తామని వ్యవసాయ డివిజనల్ అధికారి సరిత తెలిపారు. బుధవారం రోజున జక్కేపల్లి గ్రామంలో రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి సరిత పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం అన్ని గ్రామపంచాయతీ లలో నిర్వహించబడుతుందని తెలియజేశారు. రైతు రుణమాఫీ జరగని ప్రతి రైతు కుటుంబ సభ్యులను రేషన్ కార్డు లేని రైతులను షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాలలో ధ్రువీకరణ పత్రంతోపాటు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు జిరాక్సులు, లోన్ వివరములతో మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మరియు జుజ్జులరావుపేట క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి రవితేజ మరియు గట్టుసింగారం క్లస్టర్ ఏఈఓ వంశీకృష్ణ పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను నిర్ధారణ చేస్తున్న వ్యవసాయ అధికారులు

టేకులపల్లి, ఆగస్టు 28( జనం సాక్షి):
ప్రభుత్వం అందిస్తున్న రుణమాఫీ లో వివిధ కారణాల చేత కొందరు రైతుల రుణాలు అర్హతలు ఉండి రుణమాఫి కాకపోవడంతో ప్రభుత్వం అలాంటి వారిని వెంటనే గుర్తించి కుటుంబ సభ్యుల నిర్ధారణ చేపట్టాలని వ్యవసాయ అధికారులను ప్రభుత్వం ఆదేశించడంతో అందులో భాగంగా వ్యవసాయ అధికారులు బుధవారం కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం బొమ్మనపల్లి గ్రామంలో పర్యటించి కుటుంబ సభ్యుల నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబూరావు పాల్గొని స్వయంగా యాప్ లో అప్లోడ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం అనంతరం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన దోర్నాల కృష్ణ అనే రైతు వరి పొలం సందర్శించి పరిశీలించారు. ఆ నాటిన వరి పొలంలో అజోల్లా జీవన ఎరువును వెదజల్లేరు. రైతులకు ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఇల్లందు వ్యవసాయ సంచాలకులు జి లాల్ చంద్, మండల వ్యవసాయ అధికారిని అన్నపూర్ణ ,ఏఈఓ భాగ్య శ్రీ, రైతులు పాల్గొన్నారు.






## సైన్ ఎన్జీవో నిరుపేద మహిళలకు సహకారం



భద్రాచలం , ఆగస్టు 28 (జనం సాక్షి) పట్టణంలోని పాల కేంద్రంలో ఒక నిరుపేద కుటుంబానికి చెందిన కె స్వరూప కు సైన్ ఎన్జీవో ద్వారా కందిపప్పు ఆయిల్ 25 కేజీల బియ్యం ఇంకా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సైన్ ఎన్జీవో అధ్యక్షులు బాబు మాట్లాడుతూ సైన్ ఎన్జీవో పేద వాళ్ళ కోసం పనిచేస్తుందని అందులో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన ఈ స్వరూప ఆర్థిక పరిస్థితులు బాగాలేక అనేక ఇబ్బందులకు గురవుతుందని తెలుసుకొని ఎన్జీవో ద్వారా ఆమెకు చచెల్లించి పోయి ఎన్జీవో ద్వారా ఆ మహిళకి నిత్యాశ సరుకులు అందజేయడం జరిగింది ఇలా ఎందరో నీరు పేదలు లోపల చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సైన్ ఎన్జీవో అధ్యక్షులు ఏం బాబు శ్రీను రమేష్ ఆనంద్ పాల్ మస్త సభ్యులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలి



భద్రాచలం, ఆగస్టు 28 (జనం సాక్షి)
కొత్త ప్రభుత్వ ఏర్పడి 9నెలలు పూర్తవుతున్న చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ఎందుకు అమలుకు నోచుకోవడం లేదని, అంబేద్కర్ అభయ హస్తం కోసం విధివిధానాలు తక్షణమే రూపొందించాలని దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్. చేశారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఈరోజు జరిగిన సమావేశంలో ముద్దా పిచ్చయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ ఎన్నికలకు ముందు దళిత, గిరిజనులకోసం చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ కు ఏడాది కావస్తుందని, ప్రభుత్వం ఏర్పడి 9నెలలు గడిచిందన్నారు. ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం కోసం బడ్జెట్ లో నిధులు కేటాయించారు. అయినప్పటికీ ఆ పథకం అమలుకు మార్గదర్శకాలు రూపొందించాలన్నారు. దళితుల, గిరిజనుల సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో దగ్గర రాంబాబు, కొలిక పోగు ధర్మ, ఎం మహేష్ బాబు, దళిత విద్యార్థి సంఘం నాయకులు ఎం జీవ, ఎం రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న భద్రాచలం ఎమ్మెల్యే



భద్రాచలం, ఆగస్టు 28 (జనం సాక్షి): పాల్వంచ మండలం జగన్నాధ పురం గ్రామంలో వేంచేసి ఉన్న పెద్దమ్మ తల్లి అమ్మవారిని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆచంటసీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆస్పత్రిలో పి.పి.టి.సి.లకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, ఆగస్టు 28 (జనం సాక్షి )
స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పి.పి.టి.సి. కౌన్సిలర్ ఉద్యోగ నియామకం కోసం దరహాస్తులు ఆహ్వానిస్తున్నామని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పి.పి.టి.సి. సెంటర్లో కాంట్రాక్టు ప్రాదిపదికన ఒక పి.పి.టి.సి. కౌన్సిలర్ పోస్ట్ భర్తీ చేస్తా మన్నారు. డిగ్రీ/పీ.జి యందు సోషియాలజీ / సైకాలజీ / సోషల్ వర్క్ / అంత్రోపాలజీ / హ్యూమన్ డెవలప్మెంట్ / నర్సింగ్ (కౌన్సెలింగ్ లో మూడు సంవత్సరాల అనుభవం) పూర్తిచేసిన వారు అర్హులన్నారు.అర్హత కలిగి హచ్ ఐ వి ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ సాయంత్రం 4 గంటల్లోగా (పనిదినాలలో) ఏఆర్టీ సెంటర్, రూమ్ నంబరు 39లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. వివరాలకు 9963130775 నెంబర్ ను సంప్రదించాలి అని తెలిపారు.

# ఇఫ్టు 8వ అల్ ఇండియా మహాసభను విజయవంతం చేయాండి

టేకులపల్లి, ఆగస్టు 28 (జనం సాక్షి):
సెప్టెంబర్- 1,2 తేదీలలో పూణే నగరంలో జరిగే భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఇఫ్టు ) జాతీయ 8వ మహాసభ ను విజయవంతం చేయాలని కోరుతూ టేకులపల్లి మండల కేంద్రంలో ఇఫ్టు ఆద్వర్యంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్టు జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ రాంసింగ్ మాట్లాడుతూ దేశంలో 3వ సారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబించ డంలో మొండిగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ రంగ పరిశ్రమలను ఇప్పటికే కార్పొరేటు శక్తులకు అప్పగించి శ్రామిక వర్గాన్ని కోలుకోలేని దెబ్బతీశారని కార్పొరేట్లాకి ఎర్ర తివాచి పరుస్తూ కార్మికులను బానిసలుగా మర్చే పెద్ద ప్రయత్నం జరుగుతుందని పురోగమనం వైపు ఉండాల్సిన అభివృద్ధిని తిరోగమనం వైపు నడిపిస్తూ శ్రామికుల శ్రమను పెట్టుబడిదారులు మరింత దోచుకునే విధంగా నూతన చట్టాలను తయారు చేశారని అన్నారు. రాష్ట్రంలో కాంటాక్ట్ కార్మికులను, అసంఘటిత కార్మికులను పట్టించుకున్న నాధుడే లేడని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన చట్టాలకు వత్తాసు పలుకుతూ కార్మిక వర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం




నీరుగారుస్తుందని కేంద్ర, రాష్ట్ర కార్మిక వ్యతిరేక విధానాలపై శ్రామిక వర్గం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.అందులో భాగంగానే పూణే నగరంలో జరిగే 8వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, నాగులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం నిరుపేద మహిళలలకు కుట్టుమిషన్ లు తక్షణమే పంపిణీ చేయాలి

## బీఆర్ఎస్ మండల నాయకుడు మహమ్మద్ ఖయ్యూం



ఆళ్లపల్లి ఆగష్టు28( జనంసాక్షి)
ముస్లిం నిరుపేద మహిళలకు కుట్టుమిషన్లు తక్షణమే పంపిణీ చేయాలని బీఆర్ఎస్ మండల నాయకుల మహమ్మద్ ఖయ్యూం బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలిపిన ప్రకటనలో.. ముస్లిం సంఘాలు, రాజకీయ పార్టీల ప్రజా సంఘాలు మిషన్ ల పంపిణీ కోసం ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పించాలని, త్వరలో చేపట్టబోయే పోరాట కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.
జిల్లాలోని కొత్తగూడెం, అశ్వరావుపేట, ఇల్లందు, భద్రాచలం నియోజక వర్గం నిరుపేద ముస్లిం మహిళలకు గత ప్రభుత్వం కుట్టు మిషన్ లను మంజూరు చేసిందాని,. వాటిని పంపిణీ చేసేందుకు వరుసగా ఎన్నికల కోడ్స్ రావడం వల్ల పంపిణీ చేయలేకపోయామని ,అధికారులు తెలియజేస్తుండడం బాధాకరమని, కొత్త ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు కావస్తున్నప్పటికీ వాటిని పంపిణీ చేసేందుకు అధికారులు సిద్ధపడకపోవడం దురదృష్టకరమని ఆయన తెలిపారు, మిషన్ల పంపిణీ తక్షణమే చేయాలని చేపట్టబోయే కార్యక్రమంలో ముస్లిం సంఘాలు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు పాల్గొనాలని ఆయన కోరారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు, మంత్రులు ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని తక్షణమే పంపిణీ కోసం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని నలుగురు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు,ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**250 మందికి ఉచితంగా పరీక్షలు మందులు పంపిణీ**

**గ్రామీణ ప్రాంత ప్రజల కు వైద్య సేవలు అందించడమే లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశం**

**లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ**



దేవరకొండ ఆగష్టు 28(జనం సాక్షి)
గ్రామీణ పేదలకు వైద్య సేవలు అందించి వారికి బాసటగా నిలవాలని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. బుధవారం దేవరకొండ మండలంలోని బొడ్డుపల్లి లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 250 మందికి. వివిధ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాలలోని ప్రజలకు లయన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా వైద్యం అందించాలనే సంకల్పంతో ఉచిత మెగా హెల్త్ క్యాంప్లన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా బిజెపి అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి హాజరు కాగా అంకురి నరసింహ సహకారంతో క్యాంపు నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి చిలుకూరి నిరంజన్ డాక్టర్ పి జె సామ్సన్ నల్ల మాధ నారాయణరెడ్డి వనం శ్రీనివాస్ ఆప్తమలిస్ట్ హరి తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను వేగవంతం చేయండి - సన్యాసయ్య.

అమ్మ ఆదర్శ పాఠశాలలో మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్నాసయ్య గుత్తేదాలను ఆదేశించారు. కూసుమంచి మండలం లోని కేశవాపురంలో ప్రాథమిక పాఠశాల, చేగొమ్మ లో ప్రాథమిక పాఠశాల మరియు హై స్కూల్, కూసుమంచి నందు జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు.అమ్మ ఆదర్శ పాఠశాలలో మంజూరైన పనులు త్వరగా పూర్తిచేయాలని పంచాయతీరాజ్ ఏఈ ని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం తయారు చేయుటను పరిశీలించారు మిను వివరాలను అడిగి తెలుసుకున్నారు . అదేవిధంగా మండలంలోని ప్రతి పాఠశాల నందు నూట్రి గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. కూసుమంచి హైస్కూల్ దగ్గరలో స్త్రీ శక్తి (నాగ సాయి) హెూటల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, పంచాయతీ రాజ్ డి ఈ వంశీ, ఎం ఈ ఓ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఏఈ రైన్ హార్డ్, ఈజీఎస్, ఐకెపి ఎపిఎం సత్య వర్ధన్ రాజు, ఈసి కరుణ , సంబంధిత గ్రామపంచాయతీకార్యదర్శులు,ఆప్ కమిటీ సభ్యులు ఐకెపి సీసీలు పాల్గొన్నారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఐకెపి కార్యక్రమాలపై ఐకెపిసిబ్బందితో సమీక్షను నిర్వహించడం జరిగింది. గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాను త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీవో ఆదేశాలు ఇచ్చారు .

# పిల్లల పెంపకంపై పల్లెప్రపంచం ఆధ్వర్యంలో అవగాహన సభ

బోనకల్, ఆగష్టు 28, (జనం సాక్షి): మహిళలను చిన్న చూపు చూసే ప్రతి అహంకారమూ పైశాచికత్వమేనని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. మంగళవారం రాత్రి బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామంలో మహిళలపై పైశాచికత్వంకు నిరసనగా పిల్లల పెంపకం పట్ల తల్లిదండ్రులు, సమాజం బాధ్యతపై అవగాహన సభ నిర్వహించారు. శీలం గౌతమి అధ్యక్షత వహించారు. ప్రభుత్వాలు మాత్రమే ఈ సమస్యను పరిష్కరించలేవని తల్లిదండ్రులు, కుటుంబం, సమాజం లోని ప్రతి ఒక్కరూ ఆడవారిపై వివక్ష చూపే భావజాలాన్ని రూపుమాపేందుకు కృషి చేయాలని కోరారు. మంచిని అభినందించడం మేకాదు, చెడును ప్రశ్నించడం పిల్లలకు గట్టిగా నేర్పాలన్నారు. ఆదర్శ స్కూల్ ప్రిన్సిపాల్ బోడేపూడి కిరణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలపై అఘాయిత్యాలకే గాక సమాజంలో అనేక దుర్మార్గాలకు నేరప్రవృత్తి ప్రధాన కారణం అవుతోందని, ఇది పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. నేరప్రవృత్తిని అరికట్టేందుకు రాజకీయాలకతీతంగా ఐక్యంగా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ యర్రంశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ భారత్ లో తప్పు చేసేవారికి రాజకీయ మద్దతు లభించడం కూడా మహిళలపై అఘాయిత్యాలు పెరగడానికి కారణం అవుతుందన్నారు. సిపిఎం నాయకులు కిలారు సురేష్ మాట్లాడుతూ దేశంలో మత విద్వేషం పెంచే ప్రయత్నాలే తప్ప మంచిని పెంచే, దుష్టులను శిక్షించే సంస్కృతి కనుమరుగవుతుండడం మంచిది కాదన్నారు. గ్లోబల్ స్కూల్ టీచర్ దారెల్లి మురళీ కృష్ణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజలే ప్రయివేటు పోలీసింగ్ ను ఏర్పాటు చేసుకుని స్త్రీలపై అఘాయిత్యాలు అరికట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆదర్శ స్కూల్ టీచర్ తోటకూర నాగదుర్గ మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లలు మత్తు పదార్థాలకు, వ్యసనాలకు బానిసలు కావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. గుత్తా శివశంకర ప్రసాద్ మాట్లాడుతూ అందరూ కలిసి కట్టుగా ఈ సమస్యపై పోరాటం చేయాలన్నారు. కొండేటి అప్పారావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఈ సమస్యపై రాజకీయ, కుల, మతాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేస్తే ప్రతి పల్లెలో మంచి భావాలను పెంచడం అసాధ్యం కాదన్నారు. సభలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నగదు బహుమతులు ఇవ్వడం అభినందనీయం

## జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్

పెన్ పహాడ్ ఆగస్ట్ 28 (జనం సాక్షి) :
విద్యార్థులకు నగదు బహుమతి ఇచ్చి ప్రోత్సహించడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు, బుధవారం మండల లోని అనంతారం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ని విద్యార్థులకు యాక్ట్ తెలంగాణ అసోసియేషన్ కాన్బెర ఆస్ట్రేలియా వారి నగదు బహుమతిని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ 60 వేల రూపాయలు నగదు బహుమతిని విద్యార్థులకు అందించారు, వారిలో ఎస్ఎస్సి 2024 లో అధిక మార్కులతో పాసైన వారు ఓ అశ్విని 10 వేలు, ఎం దిలీప్ 10 వేలు, జే సంతోష్ రెడ్డి 10 వేలు, పి స్పందన 5 వేలు, ఎం శ్రీవిద్య 5 వేలు, ఎం అంకిత 5 వేలు, 9వ తరగతి విద్యార్థులు పి శిరీష 5 వేలు, జి చందన 5 వేలు, పి అశ్విని 5 వేల, రూపాయలు బహుమతులు అందుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకొని కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు, యాక్ట్ తెలంగాణ అసోసియేషన్ లోని కార్యవర్గ సభ్యులందరినీ అభినందించారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నకేర కంటి రవి, ప్రధానోపాధ్యాయులు కే మల్లారెడ్డి, ఏసి జి ఈ శ్రీనయ్య, ఏ ఏ పీ సి చైర్మన్ దంతాల వాణి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..



# గిరిజనుల సాంప్రదాయ వేడుక తీజ్ మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి



కొండమల్లేపల్లి, ఆగస్టు 28 ( జనంసాక్షి ) : గిరిజనుల సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అయిన తీజ్ వేడుకలను మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బుడ్డోని తండాలో మాజీ ఉప సర్పంచ్ మూడావత్ మంగ్యా నాయక్ ఆధ్వర్యంలో బుధవారం రోజున సాయంత్రం గిరిజనులు ఘనంగా తీజ్ పండుగ నిర్వహించుకున్నారు ఈ వేడుకలో ముఖ్యఅతిధిగా మాజీ ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి గిరిజనుల సాంప్రదాయ దుస్తులు ధరించి తీజ్ వేడుకలలో పాల్గొని గిరిజన ప్రజలకు తీజ్ శుభాకాంక్షలు తెలిపారు. తీజ్ వేడుకలకు వివిధ ప్రాంతాల నుంచి వారి బంధువులు భారీగా తరలి రావడంతో తండా జనసంద్రమైంది ఉదయం నుంచి రాత్రి వరకు తీజ్ వేడుకలు కొనసాగాయి చిన్నారుల మొదలు వృద్ధుల వరకు గిరిజనులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని సందడి చేశారు గిరిజన యువతులు తమ ఆచారం ప్రకారం మాజీ ప్రజా ప్రతినిధులకు మొలకలను అందజేసి తీజ్ శుభాకాంక్షలు తెలిపారు తీజ్ వేడుకల్లో యువతీ యువకులు డ్యాన్సులు చేశారు గిరిజనుల వేషధారణతో చిన్నారులు యువతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు తొమ్మిది రోజులు పాటు పూజలు చేసి వేయించిన మొలకల బుట్టలను ఆలయంలో ఉంచారు అనంతరం పెళ్లి కానీ యువతులు, చిన్నారులు పట్టు వస్త్రాలు ధరించి బుట్టలను నెత్తిన పెట్టుకొని తండాలో ఊరేగింపు నిర్వహించారు తమను చల్లగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని గిరిజనులు పూజలు చేశారు మొలకలున్న బుట్టలను ఎత్తుకొని భారీ ర్యాలీ నిర్వహించారు తొమ్మిది రోజుల పాటు ఉపవాసాలు ఉంటూ ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం వేళలో ఈ గోధుమలు అలికిన బుట్టలో నీళ్ళు పోస్తూ వాటిని పూజించారు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాన్ని ప్రతిబింభించేలా ర్యాలీలో బ్యాండు వాయిద్యాలు డీజేలను ఏర్పాటు చేశారు అనంతరం మొలకల బుట్టలను సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ జడ్పిటీసి సలహాదారు పసునూరి యుగంధర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, మాజీ సర్పంచ్ మాడ్గుల యాదగిరి, వస్కుల బక్కలయ్య, మాజీ వార్డ్ సభ్యులు కొడిదల వెంకటయ్య, మాజీ ఎంపిటిసి రాణి రాజు నాయక్, మాజీ ఎంపిటిసి పాండు నాయక్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామావత్ రమేష్ బాబు, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ముున్సిపల్ కార్మికుల పెండింగ్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

నల్గొండటౌన్, ఆగష్టు 28(జనంసాక్షి)

మున్సిపల్ కార్మికులకు పెండింగ్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎండి సలీం డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ మున్సిపల్ కార్యాలయం ముందు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేసి అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ నల్లగొండ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు రావలసిన 11 వ పి ఆర్ సి పెండింగ్ ఏరియర్స్ ఇవ్వాలని అనేకమార్లు విజ్ఞప్తి చేసిన ఫలితంగా దశలవారీగా ఇస్తామని హామీ ఇచ్చి రెండు విడతలుగా ఇచ్చి ఆపివేయడం జరిగిందని అన్నారు. తక్షణమే ఏరియర్స్ ఇప్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే నల్గొండ మున్సిపాలిటీలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు గత అనేక సంవత్సరాలుగా బట్టలు చెప్పులు సబ్బులు, నూనెలు గ్లౌజులు టవల్ లు, రైన్ కోట్లు ఇవ్వడం జరుగుతుందని గత రెండు సంవత్సరాలుగా టెండర్లు పిలుస్తున్నామనే పేరుతో ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. వాటిని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివారం ,పండుగ, జాతీయ సెలవులు లలో పనిచేస్తున్నప్పటికీ తదుపరి రోజుల్లో సెలవు ఇచ్చే ఆనవాయితీ ఉండేది. ఇప్పుడు సెలవులు ఇవ్వకుండా, కొన్ని సందర్భాల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు కూడా పని చేయించు కుంటున్నారని అన్నారు. పట్టణంలో కౌన్సిలర్లు వాళ్ళ బంధువులు కూడా కార్మికులను బూతులు తిడుతూ వేధింపులకు గురి చేస్తున్నారు. విలాంటి వాటిపై కమిషనర్ కు అనేక మార్లు నోటీస్ల మౌఖికంకంగా,తెలియపరిచినప్పటి ఎటువంటి చర్యలు లేవని ప్రజాప్రతినిధుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. పెండింగ్ ఏరియర్స్ ,సెలవులు, బట్టలు చెప్పులు తక్షణమే ఇవ్వాలని లేనియెడల పట్టణంలో మొత్తం పారిశుధ్య పనులు నిలిపివేసి సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ కార్యదర్శి పెరిక కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, కోశాధికారి పాలడుగు వెంకటేశం కత్తుల కృష్ణవేణి తీగల ఎల్లమ్మ పాండు పందుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవు

## అంగన్వాడీలలో పౌష్టికాహార పంపిణీ పై అవగాహన ఆదేశాలు

### జిల్లా సంక్షేమ అధికారి కృష్ణ వేణి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 28 (జనం సాక్షి)

అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహార పంపిణీ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి తెలిపా రు.

రామన్నపేట మోత్కూరు ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడీ అయాలకు బుధవారం ప్రాజెక్టు స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి కేంద్రం నిర్వహణ ఖచ్చితమైన అదేశాలు ఇచ్చారు. అంగన్వాడి కేంద్రానికి సప్లై చేసిన ఆహార పదార్థాలు గుడ్లు, పాలు బాలామృతం. పప్పు .మొదలైనవి నాణ్యమైన వి మాత్రమే పరిశీలించిన తర్వాత మాత్రమే బయోమెట్రిక్ వేసి సప్లయర్ నుంచి తీసుకోవాలి అన్నారు,కేంద్రంలో ప్రతిరోజూ ఆహార పదార్థాలు పరిశీలిచుకుని పాడైనవి కాలం చెల్లినవి ఏమైనా ఉంటే పారవేసి శుభ్రముగా కేంద్రములో నిల్వ చేసుకోవాలి, గర్భిణీలు బాలింతలు ప్రీస్కూల్ పిల్లలు కు అంగన్వాడి కేంద్రంలోనే వండి పెట్టాలి, ప్రతి నెల రెండుసార్లు అనగా ఒకటో తారీఖున 16వ తారీఖున ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టేక్ హెూం రేషన్ మంచిగా ఉన్నవి లేనిది చెక్ చేసి ఇవ్వాలి. అంగన్వాడి కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా పరిశు భ్రంగా ఉంచుకోవాలి, ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారిని హెచ్చరించారు. ఈ సందర్భంగా దాచారం ఒకటో కేంద్రం పాటిమట్ల అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి తగు సూచనలను ఇవ్వడం జరిగింది.

# నేటి నుండి మండల సాయి స్థాయి ఎస్జీఎఫ్ క్రీడోత్సవాలు..

తుంగతుర్తి ఆగస్టు 28 (జనం సాక్షి)

మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో నేటి నుండి ఈ నెల 30 తేదీ వరకు పానుగంటి సుమతి దేవి స్మారకార్థం దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మండల స్థాయి అండర్ 14 బాల, బాలికలు అండర్ 17 బాల, బాలికలకు నిర్వహించే క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని ఎస్.జి.ఎఫ్ మండల చైర్మన్ ఎంఈఓ బోయిని లింగయ్య, మండల సెక్రెటరీ కొండగడుపుల యాకయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడా పోటీలలో కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# జగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగుల, నోట్ బుక్కులు, ప్రోత్సాహక బహుమతులు పంపిణి

## సమాజ సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత: మర్రిగూడ ఎస్సై రంగారెడ్డి



మర్రిగూడ, ఆగస్టు28, (జనం సాక్షి ) జగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగుల, నోట్ బుక్కులు, ప్రోత్సాహక బహుమతులు పంపిణీ, మర్రిగూడ మండలంలోని యరగండ్ల పల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆగష్టు 29 జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మర్రిగూడ ఎస్ఐ రంగారెడ్డి పాల్గొని విద్యార్థులకు బ్యాగులు, నోట్ బుక్స్ మరియు ప్రోత్సాహక బహుమతులుఅందజేశారు, ఈ సందర్భంగా ఎస్ఐ రంగారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యా పట్ల మరియు క్రీడల పట్ల ఆసక్తి కలిగించడానికి జగతి ఫౌండేషన్ చైర్మన్ దుర్గ కళ్యాణి మరియు ఫౌండేషన్ సభ్యులు బహుమతులు అందజేయడం అభినందనీయనమని, విద్యార్థులు కృషి పట్టుదల తో కష్టపడి చదవాలని క్రమశిక్షణతోమెలగాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలతి, ఫౌండేషన్ సభ్యులు జ్యోష్న రెడ్డి , పూర్ణ చందర్ రెడ్డి , రామచందర్,అశోక్ రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు జమ్ముల వెంకటేష్, సిలివేరు యాదయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలను కలిసికట్టుగా నిర్మూలిద్దాం..

చింతపల్లి, ఆగస్టు 28(జనం సాక్షి)

మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చింతపల్లి ఎంపీడీవో సుజాత అన్నారు.. ఎంపీడీవో కార్యాలయం ఆధ్వర్యంలో చింతపల్లి మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద వరకు గంజాయి, మాదక ద్రవ్యాల నివారణపై ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ నవీన్ కుమార్, ఎస్సై బి యాదయ్య, పాల్గొన్నారు, ఆయన మాట్లాడుతూ పిల్లలు యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లితండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఒక్కసారి వాడి చూద్దామని ఒక్కసారి వాడటం వల్ల బానిస అయిపోనని అనుకొని మొదటిసారి వాడతారన్నారు. ఆ ఒక్కసారి అని చేసిన మొదటి తప్పుకే యువత కాలక్రమేణా బానిసలై తన జీవితంతో పాటు తనపై ఆధార పడి ఉన్న కుటుంబ సభ్యుల జీవితాలు ఛిద్రం అయిపోతాయని పేర్కొన్నారు. అందుకే యువత ఆ ఒక్కసారి కూడా సిగరెట్, గుట్కా, పాన్ మసాలా, గంజాయి వంటి వాటి జోలికి పోవద్దని చెప్పారు, యువత గొప్ప కలలు కానీ వాటి సాకారానికి పాటు పడాలని కోరారు.. ఈ కార్యక్రమంలో అధికారులు, చింతపల్లి మండల మహిళా సమైక్య అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..





# పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయం..

### డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ

తుంగతుర్తి ఆగస్టు 28 (జనం సాక్షి)
పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అండెం ఫౌండేషన్ వారు ముందుకు రావడం అభినందనీయమని ప్రాథమిక పాఠశాల. జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు సునీత రాణి. శ్రీనివాస్ లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని అన్నారం జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో డైనింగ్ హాల్ లేక విద్యార్థులు అవస్థలు పడుతున్న విషయాన్ని గమనించి డైనింగ్ హాల్ నిర్మించడం కోసం ముందుకు వచ్చారు ఈ మేరకు భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అండెం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అండెం మహేందర్ రెడ్డి తాను పుట్టి పెరిగిన గ్రామంలోని పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటు అందించడం అభినందనీయమన్నారు. ఈ మేరకు ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అండెం ఫౌండేషన్ డైరెక్టర్లు అండెం వెంకట్ రెడ్డి, బద్ధం గౌతమ్ రెడ్డి, ఉపాధ్యాయులు సోమయ్య, దేవేందర్, నరేందర్, లక్ష్మి, రేణుక, గ్రామస్తులు కుంట దయాకర్, ఉప్పలయ్య, హరీష్, నారయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాలలోని ఓయూ స్టడీ సెంటర్‌ను సందర్శించిన జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 28 (జనం సాక్షి):
జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళాశాలలో నిర్వహింపబడుతున్నఅంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ను జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్ బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఏ వై ఎన్ స్టడీ సెంటర్ కు సంబంధించిన నిర్వాహకులతో, సంబంధిత సబ్జెక్టులకు చెందిన కౌన్సిలర్ లతో సమావేశమై వివిధ అంశాలను చర్చిస్తూ స్టడీ సెంటర్ కు మరింత బలాన్ని మెరుగుపరిచే వ్యూహాలపై చర్చించారు. డిగ్రీ, పీజి విద్యలను చదువుకోవాలనుకునే వారికి అందుబాటులో ఉండేలా, నాణ్యమైన విద్యను అందించడానికి గత 40 సంవత్స రాలు గా కట్టుబడి ఉన్నామని, నేటి పోటీ ప్రపంచంలో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానాన్ని అందించడానికి అధ్యయన కేంద్రం తన ప్రయత్నాలను రెట్టింపు చేయాలని ఫోన్ ఇన్ ద్వారా ఓపెన్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సుధారాణి తెలిపారు. సరైన విధానం, మద్దతుతో ఓపెన్ యూనివర్శిటీ స్టడీ సెంటర్ మన ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే అకడమిక్ ఎక్సలెన్స్‌కు కేంద్రంగా మారగలదనీ, విద్యార్థులు అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలను గుర్తించడానికి, సమర్థవంతమైన పరిష్కారాలను అమలు చేయడానికి మేము కేంద్రంతో కలిసి పని చేస్తామన్నారు. స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేశ్ వినతిపై స్టడీ సెంటర్ కు కావలసిన ఫర్నీచర్, లాప్ టాప్, ప్రింటర్ మొదలైన వస్తువులను వెంటనే సమకూర్చుటకు జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్ సమ్మతిని తెలిపారు.,ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్, స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి.రమేశ్, స్టడీ సెంటర్ జాక్టో బి.బాలయ్య, అధ్యాపకులు బాల్ రెడ్డి, సుధ, శివప్రసాద్, సత్యనారాయణ, బాల రాజు, పాండురంగం, లింగమూర్తి, ఆసిఫ్, శివ, పవన్ కుమార్, యాదగిరి, శశికిరణ్, బాలరాజు పాల్గొన్నారు.



# అధ్యయన కేంద్రాలలో రెట్టింపు ప్రయత్నాలు చేయాలి

### అవసరమైన నైపుణ్యాలను పరిజ్ఞానాన్ని అందించడానికిఎస్ ఎల్ ఎన్ ఎస్ కళాశాలలోని ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ను సందర్శించిన జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్



భువనగిరి ప్రతినిధి, ఆగస్టు 28 (జనం సాక్షి) జిల్లా కేంద్రంలోని ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ను జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్ సందర్శించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సుధారాణి ఫోన్ ఇన్ కార్యక్రమంలో మాట్లాడు తూనేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విజయాలు సాధించడానికి అవసరమైన నైపుణ్యాలను పరి జ్ఞానం అధ్యయన కేంద్రాలు పెంపొందించింది కృషి చేయాలని సూచించారు.శ్రీ లక్ష్మీ నరసింహస్వామి డిగ్రీ కళాశాలలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ నుఈ సందర్భంగా స్టడీ సెంటర్ కు సంబంధించిన నిర్వాహకులతో, సంబంధిత సబ్జెక్టులకు చెందిన కౌన్సిలర్ల తో సమావేశమై , వివిధ అంశాలపై చర్చించారు. స్టడీ సెంటర్‌లో ఎక్కువ మంది విద్యార్థులను చేర్పించుటకు వినూత్నమైన ఔట్‌రీచ్ కార్యక్రమాలు, మెరుగైన అకడమిక్ ఆఫర్‌లు, మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని నిర్వాహకులకు ఆమె కోరారు. డిగ్రీ, పీజి విద్యలను చదువుకోవాలనుకునే వారికి అందుబాటులో ఉండేలా, నాణ్యమైన విద్యను అందించడానికి గత 40 సంవత్సరాలుగా యూనివర్సిటీ పనిచేస్తుందన్నారు.ఈ సందర్భంగా, స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేశ్ వినతిపై స్టడీ సెంటర్ కు కావలసిన ఫర్నీచర్, లాప్ టాప్, ప్రింటర్ మొదలైన మౌలిక సదుపాయాలు వెంటనే సమకూర్చుటకు జాయింట్ డైరెక్టర్ ధర్మా నాయక్ సమ్మతిని తెలియజేశారు.ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్, స్టడీ సెంటర్ కో- ఆర్డినేటర్ డాక్టర్ జి.రమేశ్, స్టడీ సెంటర్ జాక్టో బి.బాలయ్య, అధ్యాపకులు బాల్ రెడ్డి, సుధ, శివప్రసాద్, సత్యనారాయణ, బాల రాజు, పాండురంగం, లింగ స్వామి, శివ, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్లెం వీరారెడ్డి స్మారక భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..

### -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ



భూదాన్ పోచంపల్లి, ఆగష్టు 28(జనం సాక్షి): తెలంగాణ సాయుధ పోరాట వీర యోధుడు, అమరజీవి కామ్రేడ్ కళ్లెం వీరారెడ్డి స్మారకార్థం, ప్రజల అవసరాల కోసం భూదాన్ పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో నిర్మించిన భవనాన్ని ఈనెల 30వ తేదీన ఉదయం 11 గంటలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం ప్రారంభిస్తున్నారని ఈ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, అభ్యుదయవాదులు, కవులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. బుధవారం నాడు భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి గ్రామంలో వీరారెడ్డి స్మారకార్థం నిర్మించి ప్రారంభానికి సిద్ధమైన భవనాన్ని సీనియర్ సిపిఎం నాయకులు గూడూరు అంజిరెడ్డి మరియు స్థానిక నాయకత్వంతో నర్సింహ కలిసి పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, సభ్యులు కంజర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ చిల్లిస్ ఫ్యామిలీ రెస్టారెంట్ నూతన ప్రారంభం

### ఎమ్మెల్యే బాలు నాయక్, రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ ముష్ని వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభం

### యువత స్వయం శక్తితో ఎదగాలి.. ఎమ్మెల్యే



దేవరకొండ ఆగష్టు 28(జనం సాక్షి) రుచికరమైన వంటకాలతో పాటు పసందైన రుచుల కోసం రెడ్ చిల్లిస్ ఏసీ ఫ్యామిలీ రెస్టారెంట్ ను సందర్శించాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్, రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ ముష్ని వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని పాత సత్యసాయి కళాశాల రోడ్డులో గల రెడ్ చిల్లిస్ ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ హోటల్ ను బుధవారం శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్, రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ ముష్ని వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రెస్టారెంట్ లో మెరుగైన సేవలు అందించినప్పుడే అందరి మన్ననలు పొందవచ్చునని, రెస్టారెంట్ కు వచ్చే వినియోగదారులను ఆకట్టుకునే విధంగా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, వినియోగదారులను దృష్టిలో పెట్టుకొని రెస్టారెంట్ లో మంచి రుచికరమైన భోజనం బిర్యానీ అందించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం రెడ్ చిల్లి రెస్టారెంట్ నిర్వాహకులు ఇడెం క్రాంతి, రావిరాల ఉమా శంకర్,వనం చిరంజీవి నూతన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా వచ్చిన అతిథులు శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్, రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ ముష్ని వెంకటేశ్వర్లు లను శాలువాతో ఘనంగా సన్మానించి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో వనం బిక్షమయ్య, ఇడేం చంద్రమౌళి, ముత్యాల సర్వయ్య, మొహమ్మద్ యూనూస్,గాజుల ఆంజనేయులు, వస్కులసత్యనారాయణ, మొహమ్మద్ ఇలియాస్,ముక్కముళ్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రైతు రుణమాఫీ

### జిల్లాలో 1260 మంది ఆన్ లైన్ నమోదు.

### కాసారబాద్ లో ఇంటింటి సర్వే సందర్శన

### -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రెండు లక్షల రుణ మాఫీ అవుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.బుధవారం కాసారబాద్ గ్రామం నందు నల్లబోతు సుకన్య రవీందర్ రెడ్డి ఇంటి వద్ద రైతు రుణమాఫీకి సంబంధించి రేషన్ కార్డు లేనివారి నుండి వ్యవసాయ అధికారులు పర్యటించి రైతుల యొక్క కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసి రుణమాఫీ రైతు భరోసా యాప్ నందు వారి యొక్క వివరాలను నమోదు చేసే కార్యక్రమంను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కాలేదని ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, షెడ్యూల్ ప్రకటించిన తేదీల్లో గ్రామంలో సంబంధిత కుటుంబ సభ్యులు అందరు అందుబాటులో ఉండి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, కుటుంబ సభ్యుల నిర్ధారణ ధ్రువీకరణ పత్రాన్ని వ్యవసాయ అధికారికి అందజేయాలని సూచించారు.వ్యవసాయ అధికారి ఆ కుటుంబ సభ్యుల యొక్క ఫోటోను యాప్ లో పొందుపరచడం జరుగుతుందని, అలాగే డిక్లరేషన్ కూడా ఆన్ లైన్ నమోదు చేయడం జరుగుతుందని ప్రజలకు సూచించారు. బుధవారం 1260 మంది ఆన్ లైన్ లో నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్, ఏఈఓలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వివోఏ లను సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

**కాంగ్రెస్ ఎన్నికల ముందు వివోఏ లకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి - సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ**

నల్గొండటౌన్, ఆగష్టు 28(జనంసాక్షి)
తెలంగాణ రాష్ట్రంలో వివోఏలుగా పనిచేస్తున్న అందరిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని అప్పటివరకు 26 వేల కనీస వేతనం అమలు చేయాలని తెలంగాణ ఐకెపి వివో ఏల ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిఆర్డిఏ పిడి కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం ఏపిడికి వినతి పత్రం అందజేశారు.ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళ సాధికారత కోసం ప్రభుత్వ పథకాల అమలు కోసం శ్రమిస్తున్న ఐకెపి వివోఏలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వ కాలంలో సమ్మె చేస్తున్న సందర్భంగా మాకు మద్దతి ఇచ్చి మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి సీతక్క ముఖ్యమంత్రిగా పిఆర్ మినిస్టర్ గా ఉన్నారని అందుకోసం వెంటనే వి ఓ ఏ ల సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని కోరారు. అర్హత కలిగిన వివో ఏ లను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని, సెర్ప్ ద్వారా గుర్తింపు కార్డులు, యూనిఫామ్, 10 లక్షల ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిలుముల దుర్గయ్య పొడిచేటి సులోచన మాట్లాడుతూ



వివోఏలు ఎంత కష్టపడి పనిచేసిన టార్గెట్ల పేరుతో సీసీలు ఏపీఎంలు వేధిస్తున్నారని, వివోఏలకు సంబంధం లేని ఆన్లైన్ పనులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీలు చేస్తున్న తప్పుల వల్ల అనేక మంది విఓఏ లకు వేతనాలు సకాలంలో రాక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ కారణాల చేత తొలగించిన వివో లందరినీ వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు యం.మంగమ్మ, కల్లూరి రేణుక, పద్మ, నాగమణి, బద్రి, సైదులు,సిఐటియు నాయకులు వెంకన్న, యూనియన్ నాయకులు లలిత, వి పద్మ, పి లలిత, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష రాసేందుకు వెళ్ళి అదృశ్యం



చంద్రుగొండ ఆగస్ట్ 28(జనంసాక్షి ): మండలంలోని దుబ్బ తండ గ్రామానికి చెందిన వివాహిత మహిళ అదృశ్యం అవడంతో బుధవారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. కుటుంబ సభ్యులు పోలీసుల కథనం ప్రకారం.. ఈనెల 3న టిటిసి పరీక్ష రాసేందుకు హైదరాబాద్ కు వెళ్లిన సుజాత తిరిగి ఇంటికి రాలేదు. ఆమెకీ కోసం కుటుంబ సభ్యులు ప్రయత్నించిన ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. భర్త సేవ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై స్వప్న తెలిపారు.

## మగువలు మెచ్చే వస్త్రాలయం...ఆకృతి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
మగువలు మెచ్చే వస్త్రాలయం ఆకృతి అని, ఆకృతి షాపింగ్ మాల్ లో మహిళలకు కావాల్సిన ఆధునిక డిజైన్ లలో డ్రెస్ మెటీరియల్, కుర్తీస్, సెట్స్, వెస్టర్న్ వేర్, ప్లాజో సెట్స్, జీన్స్ ఆకర్షణీయమైన రంగులలో లభిస్తాయని ఆకృతి వస్త్రాలయం యజమాని చిప్ప సత్యనారాయణ తెలిపారు.బుధవారం జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి సర్వీసు రోడ్ రామరాజ్ కాటన్ షోరూం పక్కన ఆకృతి షోరూమ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చిప్ప ప్రవీణ్, చిప్ప లింగమూర్తి, గుర్రం మురళీకృష్ణ, బొడ్డుపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి

**మండల వ్యవసాయ అధికారి జానకిరాములు**

కొండమల్లేపల్లి, ఆగస్టు 28 ( జనంసాక్షి ) :
రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేసేందుకు సరిపడా నిల్వలు ఉన్నందున యూరియా ఇతర ఎరువుల లభ్యతపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు తెలిపారు బుధవారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘంలో మండల వ్యవసాయ అధికారి యర్రంశెట్టి జానకిరాములు స్థానిక పిఎసిఎస్ కార్యాలయం పరిశీలించి క్షేత్ర పరిశీలన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు రుణమాఫీకి సంబంధించిన రేషన్ కార్డులు లేని రైతుల యొక్క కుటుంబ సభ్యుల ధ్రువీకరణ కోసం మండల వ్యవసాయ అధికారులు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మండల వ్యవసాయ అధికారులు గ్రామ పంచాయతీలలో రేషన్ కార్డ్ వివరాలను సర్వే చేయడం జరుగుతుందన్నారు రేషన్ కార్డు లేని వారికి రుణ మాఫీ కాలేదు కావున అలాంటి వారి కోసం సర్వే కుటుంబ నిర్ధారణ చేయడం జరుగుతుందని సర్వే టీమ్ గ్రామాలలో రావడం జరుగుతుంది కావున రైతులు ఎక్కడ ఉన్న ఆ రోజు మాత్రం గ్రామానికి రాగలరు ఆ సర్వే కోసం కావాల్సిన పత్రాలు కుటుంబ సభ్యుల ప్రతి ఒక్కరి ఆధార్ కార్డులు, పట్టా పాస్ బుక్స్, బ్యాంక్ అకౌంట్లు, ధృవీకరణ పత్రం ఈ పత్రాన్ని టీమ్ ముందు నింపి సంతకం చేయాలి.రెవెన్యూ స్టాంపులు. గ్రామాల వారీగా తేదీలను ముందు రైతులకు తెలియజేయడం జరుగుతుంది.కావున రైతులు తప్పకుండా గ్రామంలో ఉండి సహకరించగలరు వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడు రైతు రుణమాఫీ కై ధర్నా

**రాష్ట్రంలో అప్పులు ఉన్న రైతుల సంఖ్య 70 లక్షలు**
**రుణమాఫీ అయింది 20 లక్షల మందికి మాత్రమే**
**సిపిఎం ఆధ్వర్యంలో జిల్లాలోని ఆర్డీవో కార్యాలయాల ముందు నిరసన**
**జిల్లా కార్యదర్శి ఎండి జహాంగీర్**

భువనగిరి ప్రతినిధి ఆగస్టు 28 (జనం సాక్షి)
కాంగ్రెస్ అధికారంలో నికి రావడానికి రుణమాఫీ చేస్తానని ప్రకటించి నెరవేర్చలేదని అందుకు ఆర్డిఓ కార్యాలయాల ముందు ధర్నా చేపట్టనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహాంగీర్ పిలుపునిచ్చారు.రూ 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని వరంగల్ వేదికగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని, ఆగస్టు 15 లోపు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు నెర వేరలేదని దీనికి నిరసనగాభువనగిరి, చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయంలో ధర్నా నిర్వహిస్తామని తెలిపారు .జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జహంగీర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రుణమాఫీ కానీ రైతులు అయోమయంలో ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో అప్పులు ఉన్న రైతుల సంఖ్య 70 లక్షలు ఉంటే రుణమాఫీ అయినది 20 లక్షల మందికి మాత్రమే అని ఎస్ ఎల్ బి సి





లెక్కల ప్రకారం రైతుల రుణాల మొత్తం 49 వేల ఐదు వందల కోట్లు అవసరం ఉండగా రాష్ట్ర ముఖ్యమంత్రి 40,000 కోట్లు అవసరం అని తెలిపి తరువాత 31 వేల కోట్లు ఫైనల్ చేసి రుణమాఫీకి 26 వేల కోట్లు బడ్జెట్లో పెట్టి చివరికి మాఫీ చేసింది మాత్రం 1793 కోట్లు మాత్రమే అని దీన్నిబట్టి చూస్తే రుణమాఫీ వ్యవహారం మూడు అడుగులు ముందుకు రెండు అడుగులు వెనక్కి అనే విధంగా ఉన్నది అని దుయ్యబట్టారు. రుణమాఫీ కానీ రైతుల గందరగోళాన్ని తెరదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో ఇంటింటి సర్వే నిర్వహించాలని అన్నారు. రుణమాఫీ కానీ రైతులంతా రేపు ఆర్డీవో కార్యాలయాల ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు గద్దం వెంకటేష్ పాల్గొన్నారు.



## విద్య వాలంటీర్‌కు డొనేషన్ అందజేసిన దాతలు

బోనకల్లు ఆగస్టు 28,( జనంసాక్షి):
బోనకల్ మండల కేంద్రంలోని హైస్కూల్ నందు గత సంవత్సరం బయాలజీ ఉపాధ్యాయులు లేకపోవటం వలన పదవ తరగతి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హైస్కూల్ చైర్మన్ గుగులోతు నాగేశ్వరరావు దాతలు మాజీ జడ్పిటిసి బానోతు కొండ మరియు సిపిఎం బోనకల్ మండల కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి బానోతు త్రివేణి అనే విద్యా వాలంటీర్ని పదవ తరగతి విద్యార్థులకు బయాలజీ బోధించుటకు నియమించారు. బుధవారం బోనకల్ హైస్కూల్ ఆవరణలో దాతలు బానోతు కొండ 5000 రూపాయలు, తెల్లాకుల శ్రీనివాస్ 3 వేల రూపాయలు మొత్తం ఎనిమిది వేల రూపాయలను విద్యా వాలంటీ బానోతు త్రివేణికి అందజేశారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ గోపీచంద్, ఉపాధ్యాయులు నరసింహారావు, మాజీ వార్డ్ నెంబర్ ఉప్పర శ్రీను పాల్గొన్నారు.

## లవిద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ



నేరేడుచర్ల, ఆగస్టు 28 (జనంసాక్షి):
నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని కల్లూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుధవారం నోటు బుక్స్, పెన్నులు, పెన్సిల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ దాతల సహకారంతో నిరుపేదల కుటుంబాలకు, అనాథలకు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సేవలందిస్తుందన్నారు.దాత రాపోలు నవీన్ కుమార్ 50 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిల్స్, పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.వెంకట నరసయ్య, క్లబ్ సభ్యుడు గంట రంగారెడ్డి,ఉపాధ్యాయులు రామారావు, వెంకటేశ్వర్లు, గ్రామ మాజీ సర్పంచ్ పల్లె పంగు నాగరాజు,తక్కెళ్ళ నాగార్జున,తదితరులు పాల్గొన్నారు.

## సర్వీసుల క్రమబద్ధీకరణ కొరకు కాంట్రాక్ట్ అధ్యాపకుల డిమాండ్



నల్గొండ టౌన్, ఆగష్టు 28 (జనంసాక్షి) మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో దశాబ్దానికి పైగా కాంట్రాక్ట్ ప్రాతిపదిక పనిచేస్తున్న అధ్యాపకుల సేవలను గుర్తించి అర్హత కలిగిన అధ్యాపకులను రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ అధ్యాపకులు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామచంద్రుడు, దండ రవీందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మచ్చేందర్ రమేష్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## రుణమాఫీ రెండు లక్షలకు పైగా ఉన్న వారి కుటుంబ నిర్ధారణ..



ఆత్మకూరు యస్ ఆగస్ట్ 28 (జనం సాక్షి)
రైతుల పంట రుణమాఫీ సంబంధించి బ్యాంకులో తీసుకున్న రుణం 2 లక్షలకు పైగా ఉన్న హరి కుటుంబ నిర్ధారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగింది అందులో భాగంగా %ూూ% దివ్య మండల పరిధిలో ని ఏపూర్ గ్రామంలో బుధవారం రుణమాఫీ సంబంధించి రైతుల యొక్క కుటుంబ నిర్ధారణ చేయడం జరిగింది . మండల వ్యవసాయ అధికారి రైతు భరోసా పోర్టల్ నందు కుటుంబ నిర్ధారణ చేసిన రైతుల వివరాలు అప్లోడ్ చేయడం జరిగింది.ఆత్మకూరు యస్ మండలంలో మొత్తం 613 మంది రైతుల కుటుంబ నిర్ధారణ చేయవలసి ఉంది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దివ్య వ్యవసాయ విస్తరణ అధికారి శివమూర్తి బాలాజీ రైతులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం హర్షనీయం..

### శ్రవణ్ కుమార్ ప్రధానోపాధ్యాయులు



తుంగతుర్తి ఆగస్టు 28 (జనం సాక్షి)
పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావడం హర్షనీయమని గొట్టిపర్తి జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు గుమ్మడవెల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గొట్టిపర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో 1989-1999 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు మైక్ సెట్ ను బహుకరణ చేశారు. ఇటీవల జరిగినటువంటి పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్వ విద్యార్థులను పాఠశాలకు మైక్ సెట్ కావాలని కోరగా పూర్వ విద్యార్థులు వెంటనే స్పందించి దాదాపు పదివేల రూపాయల విలువచేసే మైక్ సెట్ ను ప్రధానోపాధ్యాయులు అందజేయడం పట్ల ఆయన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుల్లయ్య మరియు పూర్వ విద్యార్థులు బొమ్మగాని రమేష్ ,ముత్యం రమేష్, కోటా సతీష్, భూక్య రవికుమార్, అన్నెబోయిన రమేష్, అన్నె బోయిన తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సుర్వి శ్రీలేఖకు ఘన సత్కారం



రామన్నపేట, ఆగస్టు 29 (జనం సాక్షి) : మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన సుర్వి శ్రీలేఖ శ్రవణ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ లో సెలెక్ట్ అయినందున సుర్వి శ్రీలేఖను తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ,హంస ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్ మరియు గౌడ సంఘ జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడితే సాధ్యం కానిది ఏమీ లేదని ఈ సందర్భంగా శ్రీలేఖను అడ్వకేట్ కూనూరు శ్రీనివాస్ అభినందించారు.ఈ కార్యక్రమంలో సుర్వి కృష్ణ ,చింటూ తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతిలో విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించాలి:బొల్లారం బిక్షపతి

చిట్యాల ఆగస్ట్ 28(జనం సాక్షి)
పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి జిపిఏ సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు.చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఇఓ అనంతరము ఉపాధ్యాయులు బోధనను గమనించి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేయడం జరిగింది అలాగే పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థిని విద్యార్థులు చదువులో ఇంకా మెరుగుపడాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు మధ్యాహ్న భోజనము మెనూ ప్రకారం కచ్చితంగా విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు పి గీత,ఉపాధ్యాయులు సిహెచ్ భూపాల్ రెడ్డి,జి బాలయ్య,ఎండి నాయిముద్దీన్,ఎండి అష్రఫ్ అలీ,ఎం సాయిబాబా,ఏ చంద్రశేఖర్,ఎండి గఫ్ఫార్ తదితరులు ఉన్నారు.

### రుణమాఫీ కానీ రైతులు వ్యవసాయ కార్యాలయంలో

## దరఖాస్తులు చేసుకోవాలి



నేరేడుచర్ల,ఆగస్టు 28 (జనంసాక్షి): రైతు రుణమాఫీ కి సంబంధించి కుటుంబ సభ్యుల ధ్రువీకరణ కాని వారు,నేరేడుచర్ల మండలంలో గల బ్యాంకులలో పంట రుణం తీసుకున్న రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తును ఇవ్వాలని మండల వ్యవసాయ శాఖ అధికారి జావేద్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివిధ కారణాలతో రుణమాఫీ కాని వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.రేషన్ కార్డు ఉండి పంట రుణం రెండు లక్షల పైన ఉన్న రైతులు దరఖాస్తు ఇవ్వవలసిన అవసరం లేదన్నారు. వాళ్లకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన వెంటనే వారి ఖాతాలలో జమ అవుతుందన్నారు. రేషన్ కార్డు ఉండి పంట రుణం 2 లక్షల లోపల ఉన్న వాళ్ళు రుణమాఫీ కాకుండా ఉంటే ఆ రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## విజయలక్ష్మి కి ఆత్మీయ సన్మానం

చిట్యాల ఆగస్ట్ 28(జనం సాక్షి)
ప్రాథమిక పాఠశాల చిట్యాల లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలుగా పనిచేసి పదోన్నతి పై వెళ్లిన కందిమల్ల విజయలక్ష్మి కి బుధవారం నాడు ఆత్మీయ సన్మానం నిర్వహించడం జరిగింది. అనంతరం అధ్యాపక బృందం మాట్లాడుతూ ఆమె పాఠశాలలో విద్యార్థులకు కఠినమైన అంశాలను సులభంగా బోధించేవారు అని ఆమె సేవలను కొనియాడారు విద్యార్థులు ఉపాధ్యాయురాలను మమ్ములను విడిచి వెళ్లడం మాకు ఎంతో బాధించిందని బాధతో వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు బాదం బిక్షపతి, సరిత, సుధాకర్ రెడ్డి, పుష్పలత మాధవి ఊర్మిళ సహిత విద్య ఉపాధ్యాయులు శ్రీనివాస్, గీత పూర్వం ఈ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు చంద్రకళ స్లీవమ్మ వనజ అంగన్వాడి సిబ్బంది అపర్ణ ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.






## మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
దేశంలో రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, మద్యం మత్తు పదార్థాలను నిషేధించాలని నిరసిస్తూ పిఓడబ్ల్యూ, పిడిఎస్ యు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్ నుండి కొత్త బస్టాండ్ మీదుగా ఎంజీ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు బుధవారం భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.శిరోమణి, పిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ పీఎం మోడీ ప్రభుత్వం వచ్చాక దేశంలో రోజురోజుకు మహిళల పైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు.బయటికి వెళ్లాలంటే భయపడే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు.ఎక్కడ చూసినా వయస్సుతో సంబంధం లేకుండా చిన్నపిల్లల నుండి పండు ముసలి వరకు దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మద్యం మత్తు పదార్థాలను నిషేధించి మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.తప్పు చేసే వాళ్లు భయపడి తప్పు చేయాలనే ఆలోచనే రాకుండా ఉండే విధంగా కఠిన చట్టాలను, శిక్షలను తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక,జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక, కోశాధికారి జయమ్మ, పిడిఎస్ యు నాయకులు విజయ్, ప్రవీణ్, పిఓడబ్ల్యూ హుజూర్ నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మి, పావని, సంతోషిమాత, సయ్యద్ రేష్మ, ఎల్లమ్మ, నాగమ్మ, పద్మ, కల్పన, రేణుక,ఉమ తదితరులు పాల్గొన్నారు.

## పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



గుర్రంపోడు ఆగష్టు 28 (జనం సాక్షి)
బీఆర్ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా బుధవారం గుర్రంపోడు మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యువజన ప్రధాన కార్యదర్శి వేముల యాదయ్య,బీఆరెస్ నాయకులు ఐతగోని కృష్ణ గౌడ్,మేక రఘుపతి రెడ్డి,కూనూరు సైదిరెడ్డి నాగార్జునా చారి,షేక్ ఇస్మాయిల్,శ్రీనివాస చారి,పరిపూర్ణ చారి, అయితగోని కృష్ణ గౌడ్,కుమార్,ముడుసు నిశాంత్, నల్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):విద్యా శాఖలోని సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయడంతో పాటు విద్యాశాఖలో విలీనం చేయాలని కోరుతూ తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తాము సమగ్ర శిక్షా విభాగం విద్యాశాఖ పరిధిలో ఉండి 15 ఏళ్ల నుండి చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో 22 వేల మంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం అందక పోగా, మరణిస్తే అంత్యక్రియలకు కూడా డబ్బులు లేక విరాళాలు సేకరించి దహన సంస్కారాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు.సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని గతంలో ప్రతిపక్ష నాయకుని హోదాలో ఉన్న సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, అధికార ప్రతినిధి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సయ్యద్, కార్యదర్శి రాంబాబు, గగులోతు చిన్న తదితరులు పాల్గొన్నారు.